
బాలల

అక్టోబరు 2017

# బొమ్మరిల్లు

రూ. 20/-



శ్రీమతి రావినూతల సువర్ణాకన్నన్‌గారి

అద్భుత సీరియల్ **విచిత్ర మహల్**

# ఆశ

పేరంటాల పల్లి అనే అందమైన ఊరొకటుంది. ఆ ఊళ్లో ఒక పెద్ద చెరువు కాలవలు తామరలతో చాలా సుందరంగా ఉండేది. అది చాలా సరదాగా నీళ్లలో ఈదుతూ చేపలతో పోటీపడుతూ ఆనందంగా ఉండేది. ఇదిలా వుండగా ఒకనాడు ఆ చెరువు ఆనుకొని వున్న సపోటా చెట్టునుంచి ఒక మిగుల పండిన సపోటా చెరువులో రాలిపడింది. దాన్ని చూసిన కూర్మతి అమాంతం అందుకుని నోట్లో పెట్టుకుంది. ఆ మధురమైన రుచికి వైమరిచిపోయింది. వెంటనే తల్లి దగ్గరకు వెళ్ళి కాస్త ముక్కపెట్టి అదేమిటని అడిగింది. తల్లి నవ్వుతూ "దీన్ని సపోటా అంటారు" అంది. "సపోటా భలే బాగుందే" అని సంతోషంగా గంతులేయ సాగింది. ఆరోజు మొదలు ప్రతిరోజు సపోటా చెట్టునుంచి పళ్ళు రాలిపడతా యేమోనని ఆశగా చూస్తుండేది.

ఒకరోజు ఆ సపోటా చెట్టు మీదకెక్కి పళ్లారగిస్తున్న కోతి దాని కంటబడంది. "కోతి మిత్రమా ఓ రెండుపళ్లు విసిరేయవా" అని ప్రాధేయపడింది. కోతి కొన్ని పళ్లు చెరువులోకి విసిరింది. వాటిని తిన్న కూర్మతి ఆనందం అంత ఇంత కాదు. అది చూసిన కోతి–"ఇవేం చూశావు.. అడవిలోకి రాగలిగితే మామిడి, బత్తాయి, కమలాఫలాలు చాలా రకరకాల పళ్లుంటాయి. ఒక్కో దానిది ఒక్కోరుచి చేపలతో పోలిస్తే నువ్వు చాలా అదృష్టవంతురాలివి ఎంచక్కా నీటిలోనూ నేలమీద తిరగ్గలవు" అని అనుకున్నదే తడవుగా చెరువులోంచి బయటకొచ్చి నడవ సాగింది. పాపం అది చిన్నగా నడుస్తూ ఎంత దూరం వచ్చినా పళ్ళు దొరకలేదు. చెట్టున పళ్లున్నా ఎక్కి కోసుకోలేక పోయింది. ఆకలితో కడుపు నకనకలాడుతోంది. వెనక్కెళదామన్నా మళ్ళీ అంత దూరం ప్రయాణించాలి. చెరువులోనే ఉండుంటే చక్కగా నేస్తాల్తో ఈదుతూ ఆనందంగా గడిపేది. ఆశ తన ప్రాణం మీదకి వచ్చిందని బాధపడ సాగింది.

– ప్రతాప్ వెంకట సుబ్బారాయుడు.